గ్రంథాలయంలో చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర - పలాస : 57వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నాలుగో రోజు ఆదివారం స్థానిక శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వ హిం చారు. ఈ పోటీలో ప్రథమ విజేతగా పి.సునీత, ద్వితీయ విజేతగా ఆర్ స్వప్న, తృతీయ విజేతగా జగన్మోహన్ రావులు నిలిచారు. విజేతలకు గ్రంథాలయ అధికారి వై రాంబాబు బహు మతులను అందజేశారు. ఈ కార్య క్రమంలో కే.యుగంధర్ మీ పాపారావు హేమంత్ బాలకృష్ణ పద్మలు పాల్గొన్నారు.

మందస : 57వ గ్రంథాలయాల వారోత్సవాలు సందర్భంగా నాలుగో రోజు ఆదివారం శాఖ గ్రంధా లయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహు మతులు అందజేశారు. అధికారిణి జై విజయలక్ష్మి, ధర్మారావు మాస్టర్ పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం

విశాలాంధ్ర - పలాస : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతి రేకంగా ఉద్యమించాలని పలువురు పేర్కొన్నారు. ఆదివారం కాశిబుగ్గ గాంధీ విగ్రహం వద్ద ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ నేతృత్వంలో అనేక ప్రజా సంఘాల భాగస్వామ్యంతో కరపత్రం ను ఆవిష్కరించారు. పోస్ట్ కార్డు ఉద్యమ ఆవశ్యకతను వివరిస్తూ అనేక ప్రజాసంఘాలు మాట్లాడాయి. ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ జిల్లా నాయకుడు చౌదరి లక్ష్మణ్ రావు మాట్లా డుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థలైన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని రక్షించుకోవడానికి ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ పోస్ట్ కార్డు ఉద్యమం చేపట్టిందని విశాఖ ఉక్కు ప్రైవేటుకరణను వెతికి తీసుకోవాలని తక్షణం 10 వేల కోట్ల రూపాయల సహాయాన్ని అందివ్వాలని విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని అన్నారు. భూములు ఇచ్చిన నిర్వాసితులకు శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని ఉత్తరాంధ్రలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ నాయకులు కె.సూరి మాట్లాడుతూ ఈ ప్రజా ఉద్యమంలో భాగంగా 10 లక్షల పోస్ట్ కార్డులను ప్రధాని మోడీకి నేరుగా పంపే యజ్ఞంలో ప్రతి ఇంటి నుంచి పాల్గొవాలని ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ తరపున పిలుపునిచ్చారు. సిఎల్‌సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పత్తిరి దానేష్ మాట్లాడుతూ.. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు జరుగుతున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ నిర్ణయాన్ని మార్చుకోవట్లేదని అంతేకాకుండా నిశ్శబ్దంగా స్టీల్ ప్లాంట్‌లో అనేక నూతన పరిణామాలు చోటు చేసుకుంటు న్నాయని దొంగ దెబ్బ తీసే చర్యలను ప్రజా ఉద్యమాలు గమనిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమొక్రసీ పార్టీ జిల్లా రైతు కూలీ కమిటీ సభ్యులు కామ్రేడ్ బాలకృష్ణ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా నాయ కులు మద్దిల రామారావు పర్యావరణ కమిటీ నాయకులు బీన ఢిల్లీ రావు ప్రజా కళామందిర్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నీలకంఠం రాపాకు చిరం జీవిలు కుమార్ శ్రీకాంత్ ఉత్తరాంధ్ర మహిళా సంఘం అధ్యక్షురాలు నాగ మణి జ్యోతి ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ సభ్యులైన రొయ్య నాగరాజు పాపా రావు శేఖర్, జగన్నాథం, ఢిల్లీ, వెంకీ, అనిల్, సంజయ్ పాల్గొన్నారు.

రామ్మూర్తినాయుడుకి ఘననివాళి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు సోదరుడు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు అనారోగ్యంతో మృతి చెందడంతో మండల తెలుగుదేశం పార్టీ ఆదివారం నివాళు అర్పించింది. టీడీపీ మండల అధ్యక్షులు సూరాడ మోహన రావు ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయంలో రా మ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ ఉపాధ్యక్షులు అరసవెల్లి ఉమా మహేశ్వరరావు, మహిళా నాయకురాలు ఎస్.చంద్రకళలు ఉన్నారు.

టీడీపీ నాయకులపై దాడి చేసిన వైసీపీ నేతలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : టీడీపీ నాయకులపై దాడి చేసిన వైసీపీ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న గూడేం చిన్నారావు వారి కుటుంబ సభ్యులపై తక్షణమే పోలీసులు చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండలం టీడీపీ కార్యాలయంలో మంచి నీళ్లపేట మాజీ సర్పంచ్ టీడీపీ జిల్లా మత్స్యకార నాయకులు గుల్ల చిన్నారావు, మాజీ ఎంపిటిసి సన్నా మాధవరావు ఆకుల భాస్కరరావులు తదితరులు విలేకరులతో మాట్లాడుతూ రెండేళ్ల క్రితం జట్టి పనుల్లో కూలీ చేసిన 56 మందికి చెందిన 2 లక్షల 40 వేల రూపాయలు సొమ్ము చెల్లించాలని కాంట్రాక్టర్ వైసీపీ నాయకులు గూడేం చిన్నారావును గ్రామ సమావేశంలో అడగగా అందుకు డబ్బులు ఇవ్వకపోగా తిరిగి ఆ కుటుంబ సభ్యులతో కలిసి గ్రామ పెద్దలతో పాటు టీడీపీ నాయకులపై దాడి చేశారని అన్నారు. తిరిగి తాము చేసినట్లు వైసీపీ పచ్చ మీడియాలో ప్రకటనల చేయడంపై వారు మండి పడ్డారు. మాజీ మంత్రి అప్పలరాజు దర్శకత్వంలోనే మంచినీళ్లపేటలో కూటమి నాయకులపై దాడి చేయించారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామానికి వచ్చిన టీడీపీ నాయకులరాలు గౌతు శిరీషా కారుపై దాడికి ప్రయత్నించిన టీంలో గూడేం చిన్నారావు కూడా ఉన్నారన్నారు. అలాగే మహిళా కుటుంబ సభ్యులను అడ్డు పెట్టుకొని గ్రామంలో కొందరుపై వివిధ కేసులు నమోదు చేయించి గ్రామంలో అశాంతి వాతావరణం కల్పిస్తున్నారన్నారు. ఇలాంటి వైసీపీ నాయకులు గూడేం చిన్నారావుపై చర్యలు తీసుకోవాలని, కూలీల సొమ్ములు ఇప్పించి గ్రామంలో శాంతియుత వాతావరణం కల్పించాలని కోరారు. అలాగే కొంత మంది వైసీపీ వారు సోషల్ మీడియాలో పెడుతున్న తప్పుడు ప్రకటనపై కూడా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో బి.ఈశ్వరరావు, శ్రీను, ఎరుపల్లి జగన్నాయకులు ఉన్నారు.

ఆటపాటలుతో వినాయక మిత్రమండలి వనభోజనాలు

విశాలాంధ్ర - కొత్తూరు : కొత్తూరు నేతాజీ నగర్ ఆ స్తీసిద్ది వినాయక మిత్రమండలి ఆధ్వర్యంలో ఆది వారం పులిపుట్టి తోటలో వనసమారాధన (బోజనాలు) నిర్వ హించారు. వంద కుటుంబాలు వరకు విచ్చేశారు ఈ సందర్భంగా ఆటపాటలతో వన సమారాధన ప్రాంతం కళ కళలాడింది వివిధ ఆటల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి నివగాం ఏస్.బి.ఐ మేనేజర్ సాయి సుమాన్ బహుమతులను అందజేశారు. శ్రీసిద్ది వినాయక మిత్ర మండలి. సభ్యులు. శెట్టి భానోజీరావు , ఇప్పిలి జానకీరామ్, కలిశెట్టి విజయకుమార్, పెద్దిని సంతోష్ కె.గోవిందరావు విజయవంతానికి శ్రమించారు

ప్రమాదానికి గురైన విద్యార్థినికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - మందస : మండలం గొల్లలపాలెం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని ఆటో ప్రమాదంకు గురైంది. ఈ సంఘటనతో ఆమె కాలు విరిగిపోయింది. ఈ సమాచారం తెలుసుకున్న శ్రీ పవన్ పుత్ర సేవా సంఘం సభ్యులు విద్యార్థిని వైద్య ఖర్చుల కోసం ఆమె కుటుంబానికి 10,000 రూపాయిలు ఆర్థిక సహాయం అందించారు. విద్యార్థికి సహాయం చేసిన పవన్ పుత్ర సేవా సంస్థ సభ్యులకు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మజ్జి భాస్కరరావు, కొల్లి పాల్గుణరావు, రాపాక కేశవరావు, రెల్ల ఉమామహేశ్వరరావు, బద్రి వసంత్, గంగిట్ల దేవరాజు, కొర్నల ధనుంజాయ్ మరియు గ్రామస్తులు పాల్గున్నారు.

మన సంస్కృతి, సాంప్రదాయాలు భావితరాలకు తెలియాలి

- బాలి యాత్ర పున: ప్రారంభం మంచి నిర్ణయం

- ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్

విశాలాంధ్ర - జలుమూరు : మన సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలు గుర్తు పెట్టుకోవాలని ఎంతో చరిత్ర కలిగిన ఇలాంటి బాలి యాత్ర పున: ప్రారంభంతో మన ప్రాంత సంస్కృతి, సాంప్రదాయాలు తర తరాలు కొనసాగుతాయని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. కళింగ రాజ్య పాలనలో నదీ తీరాల్లో దీపోత్సవ కార్యక్రమం ద్వారా పితృదేవతలకు నివాళులు అర్పించే కార్యక్రమం అయిన బాలీ యాత్ర కళింగ రాజ్యం రెండు భాగాలుగా విడిపోయిన తరువాత ఒడిషాలో కొనసాగుతున్నప్పటికీ కళింగ రాజ్యం రాజధాని అయిన దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగంలో ఎన్నో దశాబ్దాలు తరువాత మరలా బాలీ యాత్రను పున: ప్రారంభించి బృహత్తర కార్యక్రమానికి ఆదివారం శ్రీకారం చుట్టారు. ఈ బాలీ యాత్రకు జిల్లా, రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా పెద్దఎత్తున భక్తులు పాల్గొని శ్రీముఖలింగేశ్వరుని దర్శనం అనంతరం వంశధార తీర (ఖరవేలఘాట్)లో దీపోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ప్రముఖులు అయిన నరసన్నపేట ఎమ్మెల్యే సతీమణి బగ్గు సుగుణమ్మ, మాజీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, కళింగ కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణంనాయుడు, మాజీ చైర్మన్ పేడాడ తిలక్, జనసేన నాయకులు ధానేటి శ్రీధర్ వంటి ప్రముఖులు బాలీ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన రవికుమార్ మాట్లాడుతూ ఆనాటి కళింగ రాజ్య పాలనలో వ్యాపారులు ఇండోనేషియాలోని బాలీ ద్వీపానికి వ్యాపారాల నిమిత్తం నౌకలద్వారా వెళ్లేవారని, వెళ్లిన వారు క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని నదీ తీరంలో కార్తీక పౌర్ణమి నాడు ప్రతీ ఏడాది బాలీ యాత్ర జరుపుకునేవారని, కళింగ రాజ్యం రెండుగా విడబడి కొంత భాగం ఒడిషాలో, కొంత భాగం ఆంధ్రాలో ఉందని, కళింగ రాజ్యం చరిత్ర, ఈ ప్రాంత ప్రతిష్టత భావితరాలకు తెలియాలంటే ఆనాటి సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించడంతో కళింగ రాజ్యం కీర్తి, మన జిల్లా ప్రతిష్ట ఈ ప్రాంత చరిత్ర భావితరాలకు తెలుస్తుందన్నారు. కులాలకు అతీతంగా ఈ యాత్ర చేపట్టడం చాలా మంచి నిర్ణయం అని, ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. తమ్మినేని సీతారాం మాట్లాడుతూ ఈ యాత్రలు ప్రతీ ఏడాది కొనసాగించి ఈ ప్రాంత అభివృద్ధికి పాటువడాలని కోరారు. ప్రతీ ఏడాది ఈ యాత్రను ఇకమీదట కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. ఈ యాత్రలో స్థానిక సర్పంచ్ తమ్మన్నగారి సతీష్, కార్యనిర్వాహక సభ్యులు డా. జీవితేశ్వరరావు, చింతాడ రామ్మోహనరావు, మొదలవలస రమేష్, పేడాడ రమణకుమారి, ఎన్ని ధనుంజయరావు, పెద్దఎత్తున భక్తులు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సారవకోట గ్రంథాలయంలో విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రంలో సారవకోట గ్రంథాలయంలో 57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక నవతేజ, యూపీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు వివిధ కథలు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో నాణ్యత పెంపొందించడానికి ఇటువంటి పరీక్షలు ఎంతో సహకరి స్తాయని గ్రంథాలయ అధికారిని డి.సాయమ్మ అన్నారు. చదువుతోపాటు పోటీ పరీక్షల్లో ముందుకు సాగాలని విశ్రాంతి ఉపాధ్యాయుడు జెకే పట్నాయక్ అన్నారు. వీరితోపాటు సహాయ అధికారి ఆర్ దుర్గాజి పలువురు పాటకలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందక రైతుల అవస్థలు

సర్వసభ్య సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసిన సభ్యులు

విశాలాంధ్ర - మందస : ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ప్రతి రైతుకు ఏటా ఇరవై వేల ఆర్థిక సాయం అందక మండల రైతాంగం అవస్థలు పడుతున్నారని మండలం కొండలోగాం ఎంపీటీసీ సవర డిల్లేశ్వరి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మండల కార్యాలయంలో ఎంపీపీ డొక్కరు దానయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువు సభ్యులు మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లపై స్పష్టత లేదని, కొంత మంది గ్యాస్ వినియోగదారులకు ఉచిత గ్యాస్ సొమ్ములు జమ కావడం లేదని అన్నారు. ఎల్‌పి నెంబర్‌తో రైతులు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవస్థలు పడుతున్నారని పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని గ్రామాల్లో భూముల రీ సర్వే జరగలేదని, హరిపురం సిహెచ్‌సిలో సిబ్బంది సక్రమంగా సేవలు అందించడం లేదని పేర్కొన్నారు. మండలం రట్టి, బేతాళపురం పరిసర ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని పలువురు సభ్యులు కోరారు. అలాగే ప్రభుత్వ శంకుస్థాపన కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించడం లేదని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, మండల ఉపాధ్యక్షులు సీర ప్రసాద్, తహసిల్దార్ హైమావతి, ఎంపీడీవో పి.సూర్యనారాయణ రెడ్డిలతో పాటు వివిధ శాఖ అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బహిరంగ సభ ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - టెక్కలి : మండలంలో స్థానిక అంబేద్కర్ భవన్లో చలో శ్రీకాకుళం గోడ పత్రిక ను ఎస్సీ మరియు ఎస్టి రిజర్వేషన్ల వర్గీకరణ పోరాట సమితి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా 29 వ తేదిన ఉదయం 7 గంటల ప్రారంభమయ్యే ర్యాలీ మరియు బహిరంగ సభకు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. దీనిలో భాగంగా నాయకులు బొకర.నారాయణ, చల్ల. రామరావు, ఆట్ల. రాహుల్ కుమార్ కామేశ్వర రావు, దాల య్య, తారక్, గడ్డయ్య, జర్జాన. బాబురావు, లోఖనాథం, సంజీవరావు, చిన్నవాడు, చంద్రశేఖర్, కనవయ్య, సూర్యనారాయణ, శ్రీనివాస్, పీస.దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

వాట్సాప్ వేదిక పుణ్యమా అని ఆ బాల్య స్నేహితులు కలయిక

- చదువుల బడిలో - గురువుల బడిలో - అనుభవాల లోగిలిలో - ఆత్మీయ కలయిక

- ఆనందంతో ఉర్రూతలూగిన పూర్వ విద్యార్థులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : వాట్సాప్ వేదిక పుణ్యమా అని ఆ బాల్య స్నేహితులు 43 ఏళ్ళ తర్వాత మరొక్క సారి ఒక్కటయ్యారు. ఒకరి నొకరు చూసుకున్న ఆనందంలో తబ్బిబ్బయి చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా కేరింతలు వేస్తూ పలు ఆటలు ఆడుతూ ఆనందించారు. శ్రీకాకుళం నగరంలోని నందమూరి తారకరామారావు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 1980-81లో చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి మండా శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. తొలిత నవంబర్ నెలలో పుట్టిన వారితో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈ మధ్య తమతో కలసి చదువు కున్న బాల్య స్నేహితురాలు కాలంలో పరమపదించిన సుందరి ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు సుమారు 80 మంది ఆదివారం వాడాడ గ్రామంలో శ్రీ తరణిక్రిష్ణ స్మారక ధార్మిక సేవా ట్రస్ట్ భవనలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకుని రోజంతా ఆనందంగా గడిపారు. తాము కలిసి చదువునేర్పిన ఉపాధ్యాయులు, తాము ఆడుకున్న పాఠశాల పరిసరాల ఒక్కసారి గత కాలపు అనుభూతులను స్నేహితులతో పంచుకొని అంతులేని ఆనందాన్ని పంచుకొని చిన్న పిల్లలయ్యారు. కార్యక్రమానికి ఇతర రాష్ట్రాలలో వివిధ హోదాల్లో ఉన్న వారు హాజరై పూర్వ విద్యార్థుల కలయిక పట్ల వారికి ఉన్న ఆసక్యతను కనబరిచారు.

5వ రోజు మున్సిపల్ కార్మికుల సమ్మె

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘ ఆధ్వర్యంలో సానిటరీ మేస్త్రులను విధుల్లోకి తీసుకోవాలని లేనియెడల పోరాటం ఉధృతం చేస్తామని మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు టి. తిరుపతిరావు ప్రధాన కార్యదర్శి కళ్యాణి. అప్పలరాజు అధ్యక్షుడు కె. వేణుగోపాల్ రావు మున్సిపల్ అధికార యంత్రాంగాన్ని హెచ్చరించారు. మున్సిపల్ సానిటరీ మేస్త్రీ లు, పారిశుధ్య కార్మికులు 5 రోజులు నుంచి సమ్మెలో ఉన్న ఊరు, వాడ దుర్వాసన విరజల్లుతున్న ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కార్మికుల సమస్యల పరిష్కారం చేసి విధుల్లో పంపించకుండా మున్సిపల్ కమీషనర్, హెల్త్ ఆఫీసర్ తాత్సారం చేస్తున్నారని వెంటనే వారినీ విధుల్లోకి తీసుకోవాలని లేకుంటే పోరాటం ఉధృతం చేస్తాం అని శ్రీకాకుళం నగర పాలక సంస్థ కార్యాలయం దగ్గర ఆందోళనలు చేశారు. మా సమస్య పరిష్కారం చేసి ముగ్గురు శానిటరీ మేస్త్రిలను విధుల్లోకి తీసుకొని యెడల రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి సిద్ధం అవుతాం అని సంఘా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేస్త్రుల సంఘం నుండి అధ్యక్షుడు ముద్దాడ. రామారావు, అల్లు. రవి, మున్సిపల్ యూనియన్ నాయకులు జె.గురుమూర్తి, ఎన్.పార్థ సారథి, ఆర్.గణేష్, తారక, డి. రమణ, రసూల్, సోగ్గాడు, అర్జీ.గణేష్, తిరుమల రావు, సీతమ్మ, అర్జీ.లక్ష్మి, సరస్వతి సోషల్ మీడియా ప్రతినిధి అరుగుల.రమణ తదితరులు పాల్గొన్నారు.

చలికాలంలో చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోండి

- ప్రభుత్వ డాక్టర్ ఎస్. రాజశేఖర్ (ఎంబిబిఎస్ డిసిహెచ్, డిఎన్బి పీడియాటిక్స్)

విశాలాంధ్ర - టెక్కలి : చలికాలం మొదలైంది ఇక చిన్న పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాల్సిందే. సాధారణంగా చల్లని వాతావరణం చిన్నపిల్లలకు అంతగా పడదు. అందుకే చలికాలంలో పిల్లలకు ఎక్కువ శాతం జ్వరం, జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తూ ఉంటాయి. ప్రస్తుత చలికాలంలో చిన్నారుల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో టెక్కలి నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ డాక్టర్ ఎస్. రాజశేఖర్ (ఎంబిబిఎస్ డిసిహెచ్, డిఎన్బి పీడియాటిక్స్) విశాలాంధ్ర పత్రిక ద్వారా తెలియ జేశారు. చలికాలంలో ఏడాదిలోపు వయసున్న పిల్లల్ని చూసుకోవడం అంత సులభమైన విషయం కాదు. ఎందుకంటే కాస్త వయసు పెరుగుతున్న కొద్దీ పిల్లల సమస్యలు మనం గుర్తించగలం కానీ, చంటి పిల్లలు విషయంలో అలా కాదు. ఇది తల్లి దండ్రులకు ఓ పెద్ద పని అనే చెప్పవచ్చు. చలికాలంలో స్నానానికి ముందు మంచి ఆయిల్ తో వారికి మసాజ్ చేయాలి. దీనివల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి రక్త ప్రసరణని మెరుగుగా చేస్తూ... జీర్ణశక్తి పెరుగుతుంది. తరువాత వేడి నీటితో కాస్త త్వర త్వరగా చేయంచేయాలి. శిశువులు చర్మం ముడతలు మెడభాగాన్ని చక్కగా పరిశుభ్రం చేసుకోవాలి. స్నానం తరువాత కాస్త తడి ఉన్నప్పుడే శరీరం అంతా మాయిశ్చరైజ్ రాయాలి. అప్పుడే వారి శరీరం పొడిబారకుండా ఉంటుందని సూచిస్తున్నారు. మందమైన బట్టలతో పాటు పాదాలు,చేతులు, తల కూడా చక్కగా కప్పాలని అంటున్నారు. చలికాలం పిల్లలు తల కూడా పొడిగా మారుతుందని అలాంటప్పుడు తప్పకుండా వారి తలకు కాస్త హెయిర్ ఆయిల్ పెట్టాలని తెలుపుతున్నారు. చలికాలంలో ఎక్కువ శాతం వైరల్ జ్వరాలు, జలుబు, దగ్గు, తుమ్ములు ఒకరి నుంచి ఒకరికి సోకుతాయి. అటువంటి సమయాలలో పిల్లలకు దూరంగా ఉంచాలి. ముఖ్యంగా చంటి పిల్లలకు ఇన్ఫెక్షన్లు రాకుండా ఉండాలంటే తల్లిపాలే సరైన మందు అని అంటున్నారు. అందుకే బాలింతలు కూడా మంచి పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, పిల్లలకు సీజనల్ వ్యాక్సిన్స్ తప్పకుండా వేయించాలని వారికి వచ్చే జలుబు దగ్గు వంటి సమస్యలను గుర్తించాలని అవసరమైన బట్టి వైద్యులను సంప్రదించాలని తెలిపారు. కానీ మనం తీసుకునే చిన్న చిన్న జాగ్రత్తలు మనం తీసుకుంటూనే వారిని జాగ్రత్తగా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. అలాగే ఐదు సంవత్సరాల పైబడిన చిన్నారులను చలికాలంలో ఎక్కువగా బైకులు పైన కానీ, రాత్రివేళ సమయాలలో ప్రయాణాలు కానీ చేయకూడదని డాక్టర్ రాజశేఖర్ సూచిస్తున్నారు. ప్రయాణ సమయాలలో చిన్న పిల్లలు శ్వాస తీసుకోవడానికి చాలా ఇబ్బంది పడుతూ ఉంటారన్నారు. మంచు ఎక్కువ కొరవడం వల్ల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. దీంతో చిన్నారుల శ్వాస నాళాలు బిగుసుకుపోవటం జరుగుతుందని, తద్వారా శ్వాస తీసుకునేందుకు ఇబ్బందులు పడే ప్రమాదం ఉందని తెలిపారు. పిల్లల్లో కొంత మందికి శ్వాస నాళాలు కొద్దిగా కొలాజ్ అయి ఉంటుందని, వాటి వలన శ్వాస తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారన్నారు. ఇలాంటి సమ యాలలో తల్లిదండ్రులు పిల్లలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలుపుతున్నారు. చలికాలంలో జలుబు దగ్గు వంటివి రాకుండా ఉండేందుకు పిల్లలను ముందుగానే అప్రమత్తం చేయాలి, బయట స్వీట్లు, ఐస్ క్రీమ్ లు, కూల్ డ్రింక్స్, ఐస్ వాటర్ తాగకుండా తినకుండా తప్పనిసరిగా తల్లిదండ్రులు జాగ్రత్తలు చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ప్రతి సమయంలో కూడా తల్లిదండ్రులు పిల్లలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలుపుతున్నారు.

ఆకట్టుకున్న 'స్థంభ దీపం'



విశాలాంధ్ర - నరసన్నపేట : పట్టణంలో పాత బస్టాండ్ సమీపంలో వున్న శ్రీ ఉమా మహేశ్వర స్వామివారి ఆలయంలో శనివారం ఏర్పాటు చేసిన స్థంభ దీపం పలువురు భక్తులను ఆకట్టుకుంది. ఈ విషయమై ఆలయ అర్చకులు, వసనాభి గణేష్ బాబు, వసనాభి రామేశ్వర్ మాట్లాడుతూ అపమృత్యు దోషాలు పోవు టకు, నవగ్రహ దోషాలు పోవుటకు, సంతాన అభివృద్ధికి, మనోసిద్ధికి, లోక కళ్యాణార్థం కోసం ఈ దీపాన్ని ఆరటి చెట్టుపై నెయ్యి దీపాలు ఏర్పాటు చేశామన్నారు. కార్తీక మాసంలో పౌర్ణమి నాడు, దశమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి తిథుల్లో ఈ స్థంభ దీపం ప్రత్యేకంగా భక్తుల కోరిక మేరకు ఏర్పాటు చేయటమవుతుందని తెలిపారు.

ముగిసిన జోన్ -1 గురుకుల బాలికల క్రీడల పోటీలు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల: ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల/ కళాశాలలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న జోన్ 1- గురుకుల పాఠశాలల విద్యార్థినుల క్రీడల పోటీలు ఆదివారంతో ముగిసాయి. ఉమ్మడి మూడు జిల్లాల్లోని 21 గురుకుల పాఠశాల/కళాశాలకు చెందిన 800 మంది విద్యార్థినులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, చెస్, క్యారమ్స్ తో పాటు 100 మీటర్లు, 200, 400, 1500 మీటర్ల రన్నింగ్, లాంగ్ జంప్, హైజం, షాట్పుట్ జావెలిన్, డిస్కస్ త్రో తదితర విభాగాల్లో పోటీలు జరిగాయి. సీనియర్స్ ఓవరాల్ చాంపియన్ షిప్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ గరుగుబెల్లి, సీనియర్ వ్యక్తి గత చాంపియన్ షిప్ ఎ. లక్ష్మి (గరుగుబెల్లి), సీనియర్ స్పోర్ట్స్ చాంపియన్ షిప్ గరుగుబెల్లి, గేమ్స్ ఛాంపియన్ షిప్ ఎచ్చెర్ల దక్కించుకున్నాయి. జూనియర్స్ స్పోర్ట్స్ చాంపియన్ షిప్ వియ్యంపేట, గేమ్స్ చాంపియన్ షిప్ పెద్దపాడు సాధించాయి. జూ నియర్స్ ఓవరాల్ చాంపియన్ షిప్ను గేమ్స్ అండ్ స్పోర్ట్స్ వియ్యంపేట, వ్యక్తిగత ఛాంపియన్ షిప్ ఎ. జీవనప్రియ (భామి (ని) దక్కించుకున్నారు. ఆదివారం ఎచ్చెర్ల కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. పద్మజ అధ్యక్షతన ముగింపు సమావేశంలో శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల గురుకుల పాఠశాలల సమన్వయకర్తలు ఎన్. బాలాజీ నాయక్, ఎస్.రూపవతి, విశ్రాంత డీసీవో బి.చం ద్రావతి, వివిధ గురుకుల కళాశాలల ప్రిన్సిపాల్స్ డి.దేవేంద్రరావు, టి.జయశ్రీ పాల్గొన్నారు. విజేతలకు మెమెంటోలు, సర్టిఫికేట్లు అందజేశారు.

స్థాపితం: 1952

విశాలాంధ్ర

తెలుగు జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెం:

సనపల రమేష్, జిల్లా బ్యూరో చీఫ్

7569642555

రజక పేద విద్యార్థుల అభివృద్ధే లక్ష్యం

- రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ అండ్ తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్

విశాలాంధ్ర - రణస్థలం : రజక పేద విద్యార్థుల విద్యా వికాసానికి తోడ్పడడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం రెండు తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో కొన్ని సంవత్సరాలుగా ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్స్ ఆధ్వర్యంలో రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ద్వారా నిరుపేద రజక కుటుంబాల పిల్లల విద్యాభ్యాసానికి అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. రజక కుటుంబాలు నేటికి ఆర్థికంగా చతికిలపడడం తో తమ వృత్తి నే నమ్ముకుని కాలం వెల్లదీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థికంగా స్థిరత్వం లేకపోవడంతో ఆసక్తి చూపక రజక వృత్తిలోనే కొనసాగుతున్నారని రజక వృత్తిలోనే కొనసాగుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నిరుపేద రజక కుటుంబాల పిల్లల చదువుకు తోడ్పాటు సదాశయంతో ఉపాధ్యాయ బృందం రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ను స్థాపించి విద్యా వికాసానికి తోడ్పడుతున్నామని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి విద్యార్జన చేయాలని నిరుపేద రజక కుటుంబాల పిల్లలకు సంఘం ద్వారా సహాయం పొందవచ్చునని రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్ భరోసా ఇచ్చారు. నిరుపేద రజక పిల్లలు,తల్లిదండ్రులు లేని పిల్లలకు రజక విద్య సేవా సంక్షేమ సంఘం ద్వారా అన్ని రకాలుగా సహకారమందిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రజక విద్య సేవా సంక్షమ సంఘం ద్వారా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థికంగా అండ దండలుగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షుడు దేవలూటి శంకర్ విజ్ఞప్తి చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ సంఘం విస్తరింప చేస్తున్నామని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు ఈ 8096646072, 6304330529 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి మృతి పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర - పోలాకి : మాజీ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు మృతి పట్ల తెలుగుదేశం పార్టీకి తీరని లోటని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు మిరియాపిల్లి వెంకట అప్పలనాయుడు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ బైరి భాస్కర్ రావు, మాజీ సర్పంచ్ ప్రతినిధి లుకలాపు రాంబాబు తదితరులు ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

1016 మంది మహిళా భక్తులచే 'సహస్ర సుందరకాండ పారాయణం'

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక మేజర్ పంచాయితీ కార్యాలయం ఆవరణలో ఉన్న గాంధీ కళా మండపంపై ఆదివారం 1016 మంది మహిళా భక్తులచే సహస్ర సుందర కాండ పారాయణం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం సంధర్భంగా శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం, శ్రీ లక్ష్మీనరసింహ కోలాట భజన బృందం, విశ్వహిందూ పరిషత్-నరసన్నపేట ప్రఖండ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొని, భక్తి ప్రపత్తులతో సహస్ర సుందరకాండ పారాయణం చేశారు. లోక కళ్యాణార్థం సర్వకార్య సిద్ధికి, నవగ్రహ దోషములు పోవుటకు, ఆపదల నుండి విముక్తి కోసం నిర్వహించిన పారాయణం కార్యక్రమానికి ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి సతీమణి, బగ్గు సుగుణమ్మ హాజరై, శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. సుమారు నాలుగు గంటల పాటు నిర్వహించిన ఈ పారాయణ కార్యక్రమానికి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాల నుండి ఒడిస్సా రాష్ట్రం నుండి మహిళలు వచ్చి సుందరాకాండ పారాయణం చేయటం విశేషం. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్, వారణాశి సంతోషి కుమారి, సాధు పరిషత్ అధ్యక్షులు, శ్రీనివాసానంద స్వామిజీ, ఉభయ రాష్ట్రాల కన్వీనర్, శ్రీ వేంకట అన్నమయ్య సేవా ట్రస్ట్ ప్రతినిధి, సునీత, కోటి హనుమాన్ చాలీసా పఠనకర్త, శ్యామ్, వూణ్ణ రాజశ్రీ, జామి వెంకటరావు, పొట్నూరు వీరభద్రస్వామి, టంకాల అర్జున్, పొట్నూరు రమేష్, వి.కృష్ణవేణి, ఎం.సుధాకర్, ఎం.ముత్యాలరావు, వి.నగేష్, కోట్ని అరవింద్, శ్రీమాన్ చామర్తి శ్రీనివాసాచార్యులు, శ్రీమాన్ చామర్తి సత్యసాయి కృష్ణమాచార్యులు, శ్రీమాన్ రేజేటి సతీష్, శ్రీమాన్ మహీంద్రాడం సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

బ్రాహ్మణుల ఐక్యత చాటండి : మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర - ఆమదాలవలస : సమాజం సంతోషంగా శాంతియుతంగా ఉన్న ప్పుడే సమాజ పురోగమనం, శ్రేయస్సు అభివృద్ధి సాధ్య మవుతుందని ఏపీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. పౌర సమాజం సంతోషంగా ఉండాలంటే సమాజంలో వివిధ వర్గాలు సంతో షంగా ఉండాలన్నారు. ఆదివా రం పట్టణంలో వేద గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్తీక వన భో జన కార్యక్రమంలో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ "బ్రాహ్మిన్" అంటే ఆలోచన లో విశాలమైన తెలివైన... జీవనోపాధిలో నీతి,మతం,వ్యక్తిత్వంలో చమత్కారం, సాహ సం...నాణ్యతలో నిజాయితీ మానవత్వం.. పాత్రలో నమ్రత, నైతికత... పనితీరులో ఆవి ష్కరణ, పరిశ్రమ.. అభిరుచి లో కొత్తదనం వంటివి అంతర్భాగంగా నిలుస్తాయన్నారు. బ్రాహ్మణ విద్యార్థి, యువత, పురోహితులు మహిళలు సంక్షేమం కోసం గత ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ ద్వారా చిత్తశుద్ధితో సేవలు అందించటం జరిగిందన్నారు. విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో బ్రాహ్మణ యువత ముందు వరుసలో నిలవాలని మాజీ స్పీకర్ ఆకాంక్షించారు..నియోజకవర్గంలో ఉన్న బ్రాహ్మణ కుల అభివృద్ధిలో ముఖ్య భాగ స్వామిగా ఉంటూ బ్రాహ్మణ బ్రాహ్మణ ఐక్యత చాటాలని ఆయన కోరారు. ఏమైనా సమ స్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాల న్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు రాజేష్ పంతులు ప్రధాన కార్య దర్శి రవి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర - టెక్కలి : శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలులో భాగంగా విద్యార్థులకు ఆదివారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. కాలేజీ ప్రిన్సిపల్ భాస్కర్ రావు(రిటైర్డ్), గ్రంథాలయ అధికారిని బి.రూపవతి అధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందనలు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు 20వ తేదీన బహు బతులను అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో విద్యార్థులు, పాఠకులు, సహా యకులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు నివారించేందుకే జంగిల్ క్లియరెన్స్

విశాలాంధ్ర - పోలాకి : ఎస్పీ కె వి మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమా దాలు నివారణ కోసం చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై రంజిత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఉదయం మండల కేంద్రం ప్రభుత్వ హాస్పిటల్ జంక్షన్ నుండి పిన్నింటిపేట రూట్ మార్గం మొగువిల్లిపేట గ్రామం మెయిన్ రోడ్డు జెసిబితో జంగిల్‌ను తొలగించే కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్సై రంజిత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం దృష్ట్యా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

మూడవ సోమవారానికి ముస్తాబైన మల్లేశ్వరస్వామి

విశాలాంధ్ర - జలుమూరు : కార్తీక మాసం మూడవ సోమవారం కోసం సారవకోట మండలం అవలంబి గ్రామంలో కొలువైయున్న శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయం వివిధ రకాల పుష్పాలతో ముస్తాబయింది. సోమవారం తెల్లవారుజాము నుండి ఆలయం తెరిచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టడం కమిటీ మరియు అర్చకులు సిద్దమయ్యారని తెలిపారు. గ్రామాల నుండి ఈ ఆలయాన్ని దర్శించి స్వామివారి ఆశీస్సులు అందుకుంటారని ఆలయ అర్చకులు తెలిపారు.

వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదైన సుందరకాండ పారాయణం

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో ఆదివారం నిర్వహించిన సహస్ర సుందరకాండ పారాయణం వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు చేయటం జరిగింది. ఈ సంధర్భంగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి, రూప్‌నాథ్, సుందరకాండ పారా యణం ఆర్గనైజర్, వారణాశి సంతోషికి అవా ర్డ్‌ను అందచేశారు. అనంతరం రూప్‌నాథ్ మాట్లా డుతూ దక్షిణ భారతదేశంలో ఎక్కడా కూడా 1016 మందితో పారాయణం చేయలేదని, మొట్ట మొదటి సారిగా నరసన్నపేటలొ నిర్వహించారని తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణంపై హర్షం

విశాలాంధ్ర - కంచిలి : కంచిలి మండలం పెద్దశ్రీరాంపురం పంచాయతీ చిన్న శ్రీరాంపురం గ్రామంలో ఆదివారం జాతీయ ఉపాధిహామీ పథకం నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు పట్ల మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నేత మాదిన రామారావు ఈ నిర్మాణం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించారు. నిర్మాణ కార్యక్రమంలో నరసింహ ప్రసాద్, శ్రీధర్, ఈశ్వరరావు, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో చిన్నారుల ఆటలు

విశాలాంధ్ర - నందిగాం : గ్రంథాలయం వారోత్సవాల సందర్భంగా నందిగాం శాఖ గ్రంథాలయంలో ఆదివారం గ్రంథాలయ పాలకులు ఉదయ్ కిరణ్ చిన్నారులకు కుర్చీ చెంచా ఆటలు ఆడించారు.

గీత కార్మికుల ఆశలు అడియాశలేనా?

మద్యం షాపులపై ఇప్పటికీ పట్టించుకోని సర్కార్

విశాలాంధ్ర - సోంపేట : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మద్యం వ్యాపార విధానంలో పలు మార్పులు చోటు చేసుకున్న సంగతి తెల్సిందే. రాష్ట్రంలో కల్లుగీత కార్మికులకు పది శాతం దుకాణాలను కేటాయిస్తామని ప్రత్యేకంగా ప్రభుత్వం హామీ ఇచ్చిన సంగతి విధితమే. నూతన మద్యం విధానం ద్వారా ప్రైవేటు వర్గాలకు రాష్ట్ర వ్యాప్తంగా కేటాయించిన దుకాణాల్లో పది శాతం దుకాణాలను గీత కార్మికులకు కేటాయిస్తామని చెప్పడంతో ఆ వర్గీయులంతా ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం నుంచి ఇప్పటికీ సరైన స్పందన రాకపోవడంతో గీత కార్మికుల ఆశలు అడియాశలు అయ్యాయని వారిలో అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లోను తరతరాలుగా కల్లుగీత వృత్తిపై ఆధారపడి లక్షలాది కుటుంబాలు బతుకు సాగిస్తున్న సంగతి తెల్సిందే. మారుతున్న పరిస్థితులు రీత్యా ప్రతిచోటా వైన్‌షాపులు అధిక మవ్వడం, దానికి తోడుగా గ్రామాల్లోను దుకా ణాల్లోను మద్యం విక్రయాలు అనధికారికంగా ఇష్టారాజ్యంగా కొనసాగడంతో దీని ప్రభావం కల్లు వ్యాపారంపై పడింది. అలాగే నిర్మాణ రంగం విపరీతంగా విస్తరించడం, రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కడికక్కడ జోరుగా సాగడంతో దాదాపు అన్ని ప్రాంతాల్లోను ఈత, తాటిచెట్లు లక్షల సంఖ్యలో కోల్పోయిన పరిస్థితి నెలకొంది. ఇదే వృత్తిపై ఆధారపడ్డ పలు సామాజిక వర్గాలకు చెందిన వారంతా వ్యాపారాలు సాగక కల్లు ఉత్పత్తి భారీగా తగ్గిపోయి వారి బతుకులు మరింత దయనీయంగా మారాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల ముందు యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లిన నారా లోకేష్‌కు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోను ఆయా వర్గాల నుంచి విన్నపాలు అధికమయ్యాయి. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మద్యం విధానంపై ముఖ్యమంత్రితో సహా పలువురు మంత్రులు నూతన మద్యం పాలసీపై రాష్ట్రంలో గీత కార్మికుల సంక్షేమానికి అను కూలంగా చేసిన ప్రకటనలు ఆయా వర్గాల్లో ఎన్నో ఆశలను రేకెత్తించాయి. కొత్త మద్యం విధానం ద్వారా ప్రైవేటు దుకాణాలు ప్రారంభించి రెండు నెలలు కావస్తున్నా గీత కార్మికుల విషయంలో ప్రభుత్వం చేసిన ప్రకటనకు ఇప్పటికీ కార్యరూపం దాల్చకపోవడంతో రాష్ట్రంలోని గీత కార్మిక వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. ప్రైవేటు వ్యక్తులకు లాటరీ విధానంలో మద్యం షాపులు కేటాయించిన సందర్భంలోనే గీత కార్మికులు రాష్ట్రంలో ప్రాంతాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసుకున్నారు. పెట్టుబడులకు అవసరమైన మొత్తాలను కూడా వడ్డీలకు అప్పులు తెచ్చి అన్ని విధాలుగా సిద్ధమయ్యారు. రాష్ట్రంలో గీత కార్మికుల కోసం 340 షాపులు కేటాయించనున్నట్టు ప్రకటి ంచడంతో ఏఏ జిల్లాల్లో ఎక్కడెక్కడ కేటాయిస్తున్నది కూడా ప్రభుత్వం జాబితా విడుదల చేసింది. వీరితో పాటు సొండి సామాజికవర్గానికి కూడా రాష్ట్రంలో నాలుగు షాపులను కేటాయించారు. దీనిపై ఆయా వర్గాల నుంచి ప్రభుత్వానికి వినతులు వెళు తున్నప్పటికి ఎటువంటి స్పందన లేకపోవడంతో ఆయా వర్గాలు ఆలోచనలో పడ్డాయి. ముఖ్యంగా రాష్ట్రంలో కల్లుగీతకు చెందిన వర్గాలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎంతగానో వెనుకబడి ఉండి సామాజిక అభివృద్ధి కోసం ఎంతగానో తపిస్తున్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటన వారిలో ఎన్నో ఆశలను నింపింది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ ప్రకటన కోసం రాష్ట్రం యావత్తు గీత కార్మికులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు.

ఉచిత చేప పిల్లల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్

విశాలాంధ్ర - హిరమండలం : మండలం లోని నౌగూడ గ్రామం లో శనివారం గిరిజన మత్స్యకారులుకు ఉచితంగా ఫింగర్ లెవల్ చేప పిల్లలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై గంగమ్మ తల్లికి పూజలు చేసి చేప పిల్లలను విడుదల చేసిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు మాట్లాడుతూ సుమారు 169 మత్స్యకార గిరిజన చెరువులకు ఉచితంగా 100 శాతం సబ్సిడీపై చేప పిల్లల పంపిణీ, అలాగే 90శాతం సబ్సిడీ పై మత్సకార వనిముట్లు జరుగుతుందని చెప్పారు. నేడు నౌగూడ గ్రామ చెరువులో చేప పిల్లలను విడిచి పెట్టి మత్స్యకారులను లక్షాధికారులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సమీకృత మత్స్య అభివృద్ధి పథకం చేపట్టిందన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో నివసించే వారికి చేపల పెంపకం ద్వారా జీవనోపాధి లభిస్తుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మత్స్య సంపదలో మరింత వృద్ధి సాధిస్తుందని, ఇటు వినియోగంలోనూ పురోగతి నెలకొంటుందని ఇప్పటివరకు మాంసం వినియోగంలోనే అగ్రభాగాన ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం ద్వారా ఉత్పత్తితో పాటు వినియోగం పెరిగిందని, గత ప్రభుత్వాలైతే మత్స్యకారులను పట్టించుకున్న పాపాన పోలేదు కానీ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అన్ని కులాలను కులవృత్తులను ఆధారపడి బ్రతికేవాళ్లను ఆదుకోవాలనే లక్ష్యంతో రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను రూపొందించడం జరిగిందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు జిల్లా ఫిషరీస్ ఆఫీసర్ పి.వి శ్రీనివాసరావు, (ఏ.డి)టి.సంతోష్ కుమార్,ఎం.డి.ఓ కాశీప్రసాద్, ముఖ్య నాయకులు, మత్స్యకారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - టెక్కలి : మండల యూటీఎఫ్ కార్యవర్గము అధ్యక్షులు పి.గణపతిరావు ఆధ్వర్యంలో యుటిఎఫ్ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహాధ్యక్షులు కె.దాలయ్య మాట్లాడుతూ ఈనెల 24,25 తేదీలలో మందస మండలం హరిపురంలో జరుగు జిల్లా స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. మార్చిలో జరగబోవు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ తరపున పోటీ చేస్తున్న ఉద్యమ అభ్యర్థి కామ్రేడ్ కోరెడ్ల విజయ్ గౌరి ని తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని, పిడిఎఫ్ తరపున ఇంతకుముందు ఎన్నికైన 13 మంది ఎమ్మెల్సీలు ఉపాధ్యాయ సమస్యల పట్ల, అణగారిన వర్గాల సమస్యల పట్ల శాసనమండలిలో నిలదీశారని అదే బాటలో విజయ గౌరీ పయనించి ఉపాధ్యాయుల సమస్యల పట్ల తమ వాణిని వినిపిస్తారని, అటువంటి అభ్యర్థిని గెలిపించుకోవడం ప్రతి ఒక్క ఉపాధ్యాయుల బాధ్యతని తెలియజేశారు. ఏపిఏఏఆర్ సమస్యలకు ఉపాధ్యాయులను బాధ్యులు చేయడము సరైన విధానం కాదని, ఉపాధ్యాయులకు కించపరిచే విధంగా ఆర్డీవో మాట్లాడడం సరైన విధానం కాదని, జనన ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయుటకు ప్రధానోపాధ్యాయులు ఇచ్చినటువంటి డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ను ప్రామాణికంగా తీసుకునే విధంగా పంచాయితీ కార్యదర్శులకు తగు సూచనలు ఇవ్వాలని, ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయాలని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్ పి.అప్పారావు మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో కనీసం మూడు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న ప్రతి ఉపాధ్యాయుడు ఓటరుగా నమోదయి ఉద్యమ అభ్యర్థి ని గెలిపించుకోవాలని కోరారు. జిల్లా కార్యదర్శి బి.శంకర్రావు మాట్లాడుతూ 24, 25వ తేదీల్లో జరుగు జిల్లా సర్వోత్సవ మహాసభలకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. మండల ప్రధాన కార్యదర్శి టీ. వైకుంఠరావు మాట్లాడుతూ పోరాట అభ్యర్థులను మండలి కు పంపిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ దిశగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఆలోచించాలని, విద్యార్థుల ఏపిఏఏఆర్ విషయంలో ఆర్డీవో ప్రవర్తించినటువంటి తీరు సమంజసంగా లేదని, ఉపాధ్యాయులను బాధ్యులు చేయడం సరికాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కార్యకర్త పి ధర్మారావు, డి పాపారావు, అరుణ్ కుమార్ టీ.వైకుంఠరావు, సిహెచ్ శ్రీనివాసరావు, ఎస్ఎస్ సత్యనారాయణ, ఎన్ కృష్ణారావు, బి.చిన్నవాడు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామ్మూర్తి నాయుడు మృతి బాధాకరం

టీడీపీ తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు రామ్మూర్తి నాయుడు మృతి బాధాకరమని టీడీపీ తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ అన్నారు. నగరంలోని విశాఖ ఏ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి స్వాతి శంకర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాణిపాకం వినాయక ఆలయం నేడు ఈ స్థాయిలో ప్రాచుర్యంతో పాటు అభివృద్ధి చెందడానికి బీజం వేసింది రామ్మూర్తినాయుడే అని చెప్పారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా ఆయన 1994-99 మధ్య ఈ ఆలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని వివరించారు. ఆలయ విస్తరణకు మాస్టర్ ప్లాన్ స్వయంగా రూపొందించారని, రైతులను ఒప్పించి వారి భూములను సేకరించి ఆలయాన్ని విశాలంగా విస్తరించారని తెలిపారు. చిత్తూరు - ఐరాల రోడ్డులోని అగరంపల్లి వద్ద ప్రధాన స్వాగత తోరణ నిర్మాణం, అక్కడి నుంచీ కాణిపాకానికి రోడ్డు విస్తరించి డివైడర్లతో కూడిన డబుల్ రోడ్డు నిర్మాణం వంటివి ఆయన చొరవ వల్ల జరిగినవేనని అన్నారు. ఆలయంలో ఆర్జిత సేవలనూ మెరుగుపరిచి భక్తులు పెరిగేందుకు కారకులయ్యారని వివారించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని రామ్మూర్తి నాయుడుకు నివాళులర్పించారు.

మంచనీళ్లపేటలో టీడీపీ నాయకుల దాష్టీకం..

జెట్టీ నిర్మాణ పనుల్లో కూలీ చెల్లింపుకు పిలిచి ఘర్షణలకు దిగిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - పలాస/వజ్రపుకొత్తూరు : మండలం మంచి నీళ్లపేటలో టీడీపీ నేతలు వైఎస్సార్సీపీ వర్గీయులపై దాష్టీకానికి తెగిపడ్డారు. ఈ ఘర్షణలో ఇద్దరు మహిళలు, మరో యువకుడిని అనవసరంగా చితకబాదడంతో వారు పలాస ప్రభుత్వాస్పత్రిలో చికిత్సకై చేరారు. గ్రామానికి సంబంధించిన డబ్బుల ఖర్చులు, జమ వివరాలపై శనివారం గ్రామ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. వైఎస్సార్సీపీ కార్యకర్త గూడేం చిన్నారావు సమావేశానికి రావాలని టీడీపీ నేతలు కబురు పంపడంతో .. చిన్నారావుతో పాటు ఆయన మేనత్తలు రట్టి లక్ష్మమ్మ, కదిరి నీలమ్మ కూడా వెళ్లారు. అసలు విషయం పక్కన పెట్టి టీడీపీ నేతలంతా కదిరి నీలమ్మ, లక్ష్మమ్మ, చిన్నా రావులపై దాడి చేశారు. నిజానికి.. 2023లో మంచినీళ్లపేట పర్యటనకు వచ్చిన గౌతు శిరీషను నిలదీశారనే కక్షతో వారిపై కక్ష పెట్టుకుని దాడులకు తెగబడ్డారని బాధితులు తెలిపారు. గాయపడిన వారు పలాస ప్రభుత్వం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. వీరిని ఆదివారం పార్టీ నాయకులతో కలిసి మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పరామర్శించారు.

టీడీపీ సభ్యత్వాల నమోదుకు అంకితభావంతో కృషి చేద్దాం

విశాలాంధ్ర - సోంపేట : తెలుగుదేశం పార్టీ 2024-25 సంవత్సరానికి చేపడుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఛాలెంజ్‌గా తీసుకుని పెద్దసంఖ్యలో సభ్యత్వాల నమోదుకు అంకితభావంతో కృషి చేద్దామని నేతలు పేర్కొన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు మద్దిల నాగేశ్వరరావు అధ్యక్షతన కొర్లాంలో జరిగిన మండలస్థాయి టీడీపీ విస్తృత సమావేశంలో ఈ మేరకు పలు విషయాలను చర్చించారు. ప్రతి గ్రామంలోను ఈ కార్యక్రమంపై చిత్తశుద్ధితో దృష్టి సారించి టీడీపీ కార్యకర్తలు, అభిమానుల నుంచి సభ్యత్వాలను స్వీకరించాలని కోరారు. అలాగే అలాగే ప్రభుత్వ విప్‌గా పదవి చేపట్టిన ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ నియోజకవర్గానికి రానున్న నేపథ్యంలో స్వాగత సత్కారాలను గూర్చి చర్చించారు. ప్రభుత్వం విస్తృతంగా నిర్మిస్తున్న సిమెంట్ రహదారుల విషయంలో పనులు చేపట్టుటకు తగిన వ్యక్తుల నియామకంలో ఎదురౌతున్న ఇబ్బందులు గూర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో సూరాడ చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుకు గురై రైతుకు అస్వస్థత

విశాలాంధ్ర - మెళియాపుట్టి : సిరిపురం లచ్చన్న పాము కాటుకుతో అస్వస్థతకు గురైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. దీనికి సంబంధించి వివరాల్లోకి వెళ్తే పంట పొలంలో పనులు చేసుకుంటుండగా ఆదివారం సాయంత్రం మెళియాపుట్టి మండల సరిహద్దు ఒడిషా దవిడిగాం గ్రామంలో చోటుచేసుకుంది. మెళియాపుట్టి మండల కేంద్రానికి చెందిన సిరిపురం లచ్చన్న అనేవ్యక్తి తన పొలం ఒరిస్సా సరిహద్దు దవిడిగాం గ్రామంలో వరిచేను కోస్తుండగా ఏదో కాటేసినట్లు అనిపించడంతో చూడగా పాము కాటేసిన ఆనవాలు కనిపించాయి. తనతోపాటు పనిచేస్తున్న కొంతమందిని పిలిచి చూపించగా పాము కాటేసిందని నిర్ధారించుకుని వెంటనే ద్విచక్రవాహనం పై మెళియాపుట్టి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి రావడంతో స్టాఫ్ నర్స్ శకుంతల ప్రథమచికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్సకోసం టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

పుణ్యక్షేత్రం శ్రీముఖలింగంలో బారు తీరిన భక్తులు



విశాలాంధ్ర - జలుమూరు : జలుమూరు మండలం శ్రీముఖలింగంలో స్వామిని దర్శించేందుకు ఆదివారం ఉదయం నుండి భక్తులు క్యూ లైన్ లో బారులు తీరు కనిపించారు. మూడవ సోమవారం భారీ రద్దీగా ఉంటుందని ముందు ఆలోచనతో ఇటు ఆంధ్ర అటు ఒడిషా ఇతర జిల్లాల నుండి తెల్లవారుజామున శ్రీముఖలింగం చేరుకొని క్యూ లైన్ లో చేరిపోయారు. ఆలయ ప్రాంగణం చుట్టూ ఏర్పాటు చేసిన క్యూలైన్లో ముందు ముఖ ద్వారం వద్ద ఉన ఆరు లైన్‌లో భారీగా జనాలు చేరారు. ముఖ్యంగా శ్రీముఖలింగానికి వెళ్లి రావడానికి ఒకే ద్వారము ఉన్నందున భక్తులు బయటికి వచ్చే దక్షిణ ద్వారం గుండా స్వామిని దర్శించేందుకు భక్తులు వెళ్లడం కాసేపు గందరగోళం జరిగింది. లోపల నుండి బయటకు రాలేక బయటనున్న వారి లోపలికి వెళ్ళలేక తొక్కిసలాడు జరిగింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు వచ్చాక ప్రశాంతం జరిగింది. కార్య నిర్వహణ అధికారి పి ప్రభాకర్ రావు సిబ్బందితో భక్తుల దర్శనాలు అక్కడ పరిస్థితులను పర్యవేక్షించారు. దక్షిణ ద్వారం వద్ద ఎటువంటి ఇబ్బంది కలగకుండా మూడవ సోమవారం భద్రత ఏర్పాటు చేయాలని పలువురు భక్తులు కోరుచున్నారు.

అడవి పిల్లి దాడిలో ఆవుదూడ మృతి

విశాలాంధ్ర - సోంపేట : ఈ మండలం మామిడిపల్లి గ్రామంలో శనివారం రాత్రి అడవి పిల్లి దాడిలో కర్రి షన్ముఖరావు అనే రైతుకు చెందిన ఆవుదూడ మృతి చెందింది. కొంత కాలంగా ఈ ప్రాంతంలో అడవి పిల్లులు, ఎలుగుబంట్లు జంతువుల పైన, మనుషులపైన దాడులకు పాల్పడుతున్న సంగతి విధితమే. ఎంతో విలువైన ప్రాణులు ఇలా అడవి జంతువులకు బలి కావడంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఇటువంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్నప్పటికీ అటవీ శాఖ అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది.

సిమెంటు రోడ్లపైనే మళ్లీ సిమెంట్ రోడ్డు నిర్మాణాలు..

పర్యవేక్షణ ఉద్యోగులకు అధిక కమిషన్‌లు...!

విశాలాంధ్ర - పలాస/మందస : పలాస నియోజవర్గం పరిధిలో వజ్రపుకొత్తూరు,పలాస, మందస మండల పరిధిలో మండల ఇంజనీరింగ్ శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, ఐటిడిఏ ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షణలో జరుగుతున్న సిమెంట్ రోడ్ల నిర్మాణాలు అధ్వానంగా తయారయ్యాయని విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపంతో నిబంధనలకు భిన్నంగా నాసిరకంగా పనులు జరుగుతున్నాయన్న ఆరోపణలు విని పిస్తున్నాయి. గత పది సంవత్సరాలకు పైగా నియోజవర్గంలో జరుగుతున్న సిమెంట్ రోడ్ల నిర్మాణ వ్యవహారం పైన, ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న రోడ్ల నిర్మాణం తీరుపై జోరుగా చర్చ జరుగుతోంది. పాత సిమెంట్ రోడ్లను మరమ్మత్తుల పేరిట ప్రస్తుతం ఉన్న సిమెంట్ రోడ్డు మీద కొత్తగా రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు చేపడుతున్నారు. శిథిలావస్థకు చేరుకొని పాడైన పాత సిమెంట్ రోడ్డును ప్రోక్లైనర్‌తో తవ్వించకుండా ఇదే రోడ్డుపై సిమెంట్ రోడ్డు నిర్మిస్తున్నారు. దీని వలన రోడ్డు నిర్మించిన రెండేళ్లకే మళ్లీ అధ్వానంగా తయారవుతోంది. అంతే కాకుండా రోడ్డు మీద రోడ్డును నిర్మించడం వల్ల గ్రామాల్లోని వీధుల్లో రోడ్ల ఎత్తు పెరిగి వర్షం పడితే చాలు ప్రజలు ఇళ్లల్లోకి వర్షపు నీరు ప్రవేశిస్తుంది. కాలువల్లో కూడా వర్షాకాలంలో నీరు పొంగిపోయి రోడ్ల మీదుగా ప్రవహిస్తుండం ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సిమెంట్ రోడ్ల నిర్మాణం తీరుపై ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు. అధిక శాతం కమిషన్ల కోసం ఉద్యోగులు, లాభాల కోసం కాంట్రాక్టర్లు కుమ్మక్కై రోడ్డు మీద రోడ్డును నిర్మిస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. అనేక చోట్ల రోడ్డు నిర్మాణాలకు అధికంగా నిధులు మంజూరు చేసి ప్రతిపాదనలు తయారు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రోడ్డు మీద రోడ్ల మరమ్మత్తుల పేరిట నిర్మించడం వలన ప్రభుత్వ ధనం కూడా అధికంగా దుర్వినియోగం అవుతోంది. ఇకపోతే సిమెంట్ రోడ్ల పనులు కూడా కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా చేస్తున్నారు. పనులు జరుగుతున్న ప్రదేశంలో ఉద్యోగుల పర్యవేక్షణ కనిపించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. కోట్లాది రూపాయలతో జరుగుతున్న ఈ పనులకు సంబంధించి రోడ్డు మీద రోడ్డు పనులు జరుగుతుండంతో ప్రజలు ఆశలు నెరవేరడం లేదు. ఈ విషయమై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ఆయా మండలాల ప్రజలు కోరుతున్నారు.

గోవిందపురంలో వైభవంగా రెయ్యమ్మ తల్లి ఉత్సవాలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : ఈ మండలం లోని గోవింద పురం లో రెయ్యమ్మ తల్లి ఉత్స వాలు ఆదివారం ఘనంగా ప్రారంభ మ య్యాయి. మూడు రోజులు పాటు అమ్మ తల్లి ఉత్సవాలు జరగ నున్నాయి. ఈ ఉత్సవాలను గోవిందాపురం సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ ఉత్సవాలకు సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, టెక్కలి మండలాలతో పాటు, ఆంధ్ర ఒడిస్సా రాష్ట్రం నుంచి వేలాది మంది భక్తులు తరలి వస్తారు. మంగళవారం చివరి రోజున పెద్ద ఎత్తున అమ్మవారి ఘటలతో తిరువీధి కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వాహక కమిటీ అధ్యక్షులు రెయ్యి ప్రసాదరావు తెలిపారు. ఈ ఉత్సవాలు సందర్భంగా పలు సంస్కతిక కార్యక్రమాలు జరగనున్నాయనీ ప్రసాద్ రెడ్డి తెలిపారు.

మృతుడు కుటుంబానికి ఎమ్మెల్సీ నర్తు పరామర్శ

విశాలాంధ్ర - కవిటి : మండలం లోని కొత్తపుట్టుగ గ్రామంకు చెందిన మామిడి హరి బాబు అనారోగ్యంతో బాధ పడుతూ ఇటీవల మృతి చెందాడు.ఈ మేరకు ఆదివారం ఎంఎల్సి నర్తు రామారావు హరి బాబు కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం రాపాకపుట్టుగ గ్రామానికి చెందిన స్వర్గీయ కరగాన పాపమ్మ సంతాప సభలో పాల్గొని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నిర్ద్వందంగా మాట్లాడాలి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : విద్యార్థులు తమ భవిష్యత్‌ను మెరుగుపర్చుకునేందుకు నిరంతర సాధన అవసరమని లైబ్రేరియన్ పూర్ణ చంద్ర బెహరా, ఆశి గౌరీ శంకర్, రవిశంకర్ మహాపాత్రోలు అన్నారు. గ్రంధాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం శాఖ గ్రంధాలయంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఏ.పి మోడల్ స్కూల్, స్థానిక స్వర్ణభారతి తదితర పాఠశాలల నుండి 30 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. "మొబైల్ ఫోన్ల వినియోగం-విద్యార్థులపై ప్రభావం" అనే అంశంపై విద్యార్థులు తమ వాక్పటిమను కనబర్చారు. ఈ సందర్భంగా న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన ఆశి గౌరీ శంకర్, రవి శంకర్ మహపాత్రోలు మాట్లాడుతు ఏదైనా ఎంచుకున్న అంశంపై పూర్తి అవగాహన కల్పించుకోవడంతో పాటు క్షుణ్ణంగా నిర్ద్వందంగా మాట్లాడితే ప్రసంగాల్లో విలువ దక్కుతుందని వివరించి, వక్తృత పోటీల మెలకువలను వివరించారు.

నారా రామ్మూర్తి నాయుడుకి నివాళులు...

విశాలాంధ్ర - టెక్కలి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు సోదరులు మరియు చంద్ర గిరి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు నారా రామ్మూర్తి నాయుడు నిన్న అనారోగ్య, స్వర్గస్థులైన కారణంగా ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మండల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి పట్టణ అధ్యక్షులు కోళ్ల లవకుమార్, మట్ట పురుషోత్తం, కోళ్ల కామేష్, రెయ్యి ప్రీతీష్ చంద్ర, సోడిముడి శివకిరణ్, తెలగవలస అప్పన్న, కొనారి శ్రీను, గుంటురౌతు వైకంఠ రావు, దొడ్ల గౌతమ్, పొట్నూరు శంకర్, కరుకోల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ వికేంద్రీకరణ

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిఆర్‌జిఎస్)ను ఈ సోమవారం నుండి మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించు కోవచ్చు నన్నారు. ప్రజలకి పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

శివాలయమం సన్నిధిలో మందుబాబు హల్ చల్

విశాలాంధ్ర - వై.రామవరం : పరమ పవిత్ర మైన శివాలయం చెంతనే మందు బాబులు మందు కొడుతూ విహారా యత్రికు లను హడలెత్తించిన సంఘటన ఆదివారం పూతి గుంట శివాలయం వద్ద చోటుచేసుకుంది. పూతి గుంటకు సమీపంలోనే చవితిదిబ్బలు లో బ్రాండీషాప్ ఉంది కార్తీకమాసం సందర్భంగా పలు ప్రాంతాల నుంచి ఇక్కడకు విహారాయత్రికులతో పాటు భవాని,అయ్యప్ప మాలలు ధరించినవారు ఇక్కడకు వచ్చి స్వామిని దర్శించి కుంటారు. ఇక్కడ ఉన్న జలపాతాల లో సందడి చేసే సమయం లో కొందరు మందు బాబు ఈ విధంగా చిందులు వేస్తూ కేకలు వేయడంతో భక్తులు భయభ్రాంతులకు గురవుతూ ఆందోళన చెందారు

ఘనంగా కాళీమాత ఆలయ 30వ వార్షికోత్సవం

విశాలాంధ్ర - కవిటి : మండలం లోని బెజ్జిపుట్టుగ గ్రామం లో కాళీ మాత ఆలయ 30వ వార్షి కోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజాము నుండి అర్చకులు తెప్పల అప్పారావు చే అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ వారు చేపట్టారు. ఉద్దానం కళాకారులచే 24 గంటల అఖండ నామ సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్దాన ప్రాంతంలో ఉండే కళాకారులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో క్విజ్ పోటీలు

విశాలాంధ్ర - ఆమదాలవలస : 57వ జాతీయ గ్రంథాలయం వారోత్సవము లు భాగంగా ఆమదాలవలస శాఖ గ్రంధా లయంలొ ఆదివారం క్విజ్ పోటీ లు నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన క్విజ్ పోటీల్లో చింతాడ ఎంహెచ్ స్కూల్ విద్యార్థికి మొదటి బహుమతి లభించింది. ద్వితీయ బహుమతి ఎంహెచ్ స్కూల్, ఎంహెచ్ స్కూ ల్ గేటు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకు న్నార విజేతలకు వారోత్స వాలు ముగింపు రోజున బహుమతులు అందించమన్నారు. న్యాయ నిర్ణతలుగా కె శ్రీనివాసరావు మాస్టా రు మరియు ఆర్ శ్రీను వ్యవహరిం చారు. శాఖా గ్రంథాలయం అధికారి కోటేశ్వరరావు తెలిపారు.